# మమదేహి కరావలంబం

**జీవితాని కంతటికీ ఏకైక లక్ష్యంగా పెంపొందించుకున్న లోతయిన ప్రేమ పట్ల నిరాశగా, వెక్కిరింపుగా మిగిలిపోతే, దానికి తట్టుకుని నిలబడగలిగిన వారు చాలా అరుదుగా ఉంటారు. అలాగ నిలబడలేని అభాగ్యులకు ఇక ఆ దైవం ఒక్కడే దిక్కు!**

## ఓగేటి ఇందిరాదేవి

అరుణకిరణుడు గృహోన్ముఖుడవుతున్నవేళలో, పరిమళాలు గుమ్మరించిపోస్తున్న సంపెంగచెట్టు సన్నిధిలో చెంపకు చేయి ఆన్చుకున్నది ఊర్మిళ. మసక చీకట్లు చొచ్చుకురావడం గమనించనేలేదు.

*　*　*

రాత్రి పదిగంటలు దాటింది. వెన్నెల పరవళ్లు తొక్కుతూంది. అప్పుడే సద్దుమణిగింది ముత్తైదువ కోలాహలం. అందమైన గదిలో, అలంకరించిన మంచంమీద ఓరగా వాలాడు శశికాంత్. అతనిచుట్టూ వింత పరిమళాలు. పెదవులు తాంబూల రాగరంజితాలు. ధరించినవి ధవళవస్త్రాలు.

ఇంతలో తలుపు చప్పుడైంది. కుతూహలంగా చూశాడు. ఊర్మిళ గుమ్మంవరకు వచ్చి ఆగిపోయింది. ఆమె తల మరీ వాలిపోయింది. మనోరమ పకపక నవ్వింది. "పదవమ్మా, పెళ్లికూతురా. బెట్టుసరి చేయ వలసింది మాదగ్గర కాదు. అదుగో, ఆ మంచంమీద రతిరాజులాగ అధివసించిఉన్నాడే ఆ పెద్దమనిషి దగ్గర" అంటూ ఆ లేజవరాలి చెక్కిలిపైన సుతారంగా చిటికేసింది అరుంధతి. మరీ ముడుచుకుపోయింది ఊర్మిళ.

ఆడపిల్లల గుసగుసలు వేడుకగా వింటున్నాడు శశికాంత్. "ఏమే, చెల్లాయీ! ఆయన దగ్గరకూడా ఇంతేనా వరస!" అంటూ ముసిముసిగా నవ్వింది అనూరాధ.

"నువ్వెక్కడో పిచ్చిమొద్దువి, రాధా! ఈ సిగ్గంతా మనదగ్గరే కదే, ఊర్మిళా!" అని మోచేత్తో పొడిచింది సుభాషిణి.

సుభాషిణిని చురుక్కున చూసి అప్రయత్నంగా లోపల అడుగుపెట్టింది ఊర్మిళ. కిలకిలలాడుతూ నిష్క్రమించారు స్నేహితురాండ్రందరూ.

బిక్కుబిక్కుమంటూ తలుపుకు ఆనుకుని నుంచున్న ఊర్మిళను, తన భార్యను, తన సమస్త కాంక్షకు ఆస్థాన భూమిని ముచ్చటగా చూశాడు శశికాంత్. మురిసిపోయాడు.

పసుపు పూసి పారాణి దిద్దిన పాదాలమీద పాలమరుగులాంటి తెల్లని పల్చని సిల్కుచీర జరీఅంచు జీరాడుతూంది. మహాశిల్పి మలిచిన పాలరాతిశిల్పంలా ఉంది వధువు. మెరుగులీనే నుదుటిపై కళ్యాణ తిలకము, మెత్తని చెక్కిలిని కాటుకచుక్క ముద్దులాడుతున్నాయి. జడనిండా కుట్టిన మల్లెలు ఒక్కసారిగా వరుడిపై పరిమళాలు వెదజల్లి త్వరపడమని హెచ్చరిస్తున్నాయి.

మంచం దిగి వచ్చి "ఊర్మిళా!" అంటూ చిబుకం పట్టి ఎత్తాడు శశికాంత్. ఝల్లుమన్నది వధువు హృదయం.

*　*　*

"ఊర్మిళా! ఓసి భావుకురాలా! చీకటి పడింది. ఇక ఇంట్లోకి రావే" అని కేకేసింది అనూరాధ. కానీ ఊర్మిళకు వినిపిస్తేగా! నవభావ మాధురులెక్కడ? అక్కగారి పిలుపులెక్కడ? ఇక లాభంలేదని తనే వెళ్లి చెయ్యిపట్టుకుని ఇంట్లోకి తీసుకువచ్చింది అనూరాధ.

అప్పచెల్లెళ్లిద్దరూ చెయ్యీ చెయ్యీ పట్టుకుని వస్తూండగా ముందుగదిలోనే ఎదురైంది దుర్గమ్మ.

"రా! అత్తా!" అని ఆదరంగా ఆహ్వానించి చాప వాల్చింది అనూరాధ. స్థిమితంగా కూచుని "ఏమే, ఊర్మిళా! బియ్యే పరీక్ష వ్యాసైనావుటగా" అన్నదావిడ నెత్తిమీది కొంగు సరిగ్గా లాక్కుని.

"ఔనత్తా!" వినమ్రంగా చెప్పింది ఊర్మిళ.

"ఫస్టుక్లాసుకూడా వచ్చిందత్తా!" అన్నది అనూరాధ సంతోషంగా.

ఇంతలో వచ్చాడు కాశీపతి.

"ఏమయ్యోయ్, కాశీపతీ! రెండో కూతురుకూడా పరీక్ష అయిందిట. మా మోహన బూరెముక్క పడేయిస్తావా? కూతుళ్ల నిద్దర్నీ ఇంట్లో పెట్టుకుని కూచుంటావా?" అని అడుకుంది దుర్గమ్మ అలవాటుప్రకారం.

"నేనుమాత్రం ఊరుకున్నానటమ్మా అక్కయ్యా! చదువుసంధ్యలూ, గుణశీలాలూ, చక్కదనమూ డబ్బుముందు పనికిరావడంలేదు" అని నిట్టూర్పుతూ నీర్కావి పట్టిన ఉత్తరీయం తీసి దణ్ణెంమీద వేశాడు కాశీపతి.

"ఔనులే పాపం, నువ్వుమాత్రమేం చేస్తావు? కాలికి బలపం కట్టుకుని సంబంధాలకోసం తిరుగుతూనే ఉంటివి. కానీ ఏదోఒకటి చూసి ముడిపెట్టెయ్యకపోతే చాలా కష్టం. తల్లిలేని పిల్లలైతిరి. రోజులసలే బాగుండలేదు. అపరంజి బొమ్మల్లాంటి పిల్లల్ని చూస్తే ఎవరికి నోరూరదు, నాయనా" అని హిత వచనాలు పలికి వెళ్లిపోయింది దుర్గమ్మ.

ఉస్సురుస్సురుమంటూ పడకకుర్చీలో కూచుని వెనక్కు వాలాడు కాశీపతి, పట్టభద్రులైన ఇద్దరు ఆడపిల్లలను గన్న తండ్రి.

*　*　*

"అదేమిటయ్యా, కాశీపతీ! పెద్దదాన్ని ఉద్యోగంలో చేర్పించావుటే ఇహ రెండోపిల్లకు చేస్తావా పెళ్లి?" ఇంట్లోకి వస్తూనే దూకుడుగా అడిగేసింది దుర్గమ్మ. మంచినీళ్లు తాగుతున్న కాశీపతికి ఉక్కిరిబిక్కిరై కొరబోయింది. లోపల ఎక్కడో ఉన్న ఊర్మిళ పరుగున వచ్చి తండ్రి గుండెమీద చెయ్యివేసి రాస్తూ "అప్పుడే నీదాకా వచ్చిందీ, అత్తా! ఖాళీగా అక్క ఉద్యోగంలో చేరింది?" అన్నది.

"దాగుతుందటే, కోడలా, మరి? అయినా, కాశీపతీ, నీ వరస నాకు సుతరామూ నచ్చలేదయ్యా!"

"ఎవరి కర్మ కెవరు కర్తలు, దుర్గమ్మక్కా! అది బియస్సీ ప్యాసయ్యాక రెండేళ్లు ఇంట్లో పెట్టుకుని వెతికితిని సంబంధాలు. కానీ . . . ప్చ్. పెళ్లైతే అవుతుంది లేకపోతే లేదు. దాని బతుకైనా అది బతుకుతుంది. ఊర్మిళనుకూడా ఊరికే ఉంచను. ఎమ్మేలో చేర్పిస్తున్నాను" అని మరో గుక్కెడు మంచినీళ్లు తాగి అటు తిరిగి పడుకున్నాడు కాశీపతి.

అంకెళ్లు నొక్కుకుంటూ, ఆశ్చర్యంతో నోరు తెరిచి ఏదో అనబోయింది దుర్గమ్మత్త.

"ఇష్! మాట్లాడకత్తా! నీకు దణ్ణంపెడతాను. నాన్నను ఇబ్బందిపెట్టకు. అసలే ఈమధ్య ఒంట్లో బావుండటల్లేదు" అంటూ ఆవిడ చెయ్యి పుచ్చుకుని వాకిట్లోకి తీసుకువెళ్లింది ఊర్మిళ.

*　*　*

"గిరీ! మన పెళ్లిసంగతి చెప్పావా? మీ అమ్మా వాళ్లేమన్నారు? మా నాన్న బెంగంతా నా పెళ్లిని గురించే. మన విషయం తెలిస్తే ఎంత సంతోషిస్తారనుకున్నావు? చెప్పు, గిరీ! ఇంకా ఆలస్యం దేనికి?" అంటూ తల వాల్చుకుంది అనూరాధ.

గిరిధర్ అనూరాధ ఆఫీసులోనే పనిచేస్తున్నాడు. అందగాడు. సౌజన్యవతి, శాంతస్వభావి అయిన అనూరాధ సాధారణంగా ఎవరితోను మాట్లాడేదికాదు. ముఖ్యంగా యువకులవంక కన్నెత్తికూడా చూసేది కాదు. కానీ గిరిధర్ తన వాకచక్యమంతా ఉపయోగించి ఆమె స్నేహాన్నీ, తద్వారా ఆమె హృదయాన్నీ సూరగొనగలిగాడు. ఇంత కష్టపడినా ఆమె దూర దూరంగానే ఉండటం అతనికి బాధాకరంగా ఉంది.

"ఆ మాటే నేనూ అంటున్నాను. ఇంకా ఆలస్యం దేనికి?" అంటూ దగ్గరగా వచ్చి ఆమె నడుం చుట్టూ చెయ్యివేశాడు కొంటెగా నవ్వుతూ.

బెదిరిపోయింది అనూరాధ. విడిపించుకుని వెళ్లిపోబోయింది. ఒక్క ఉరుకున వెళ్లి తలుపు గడియ పెట్టేశాడు గిరిధర్.

"ఎందుకు అనూ, అలా వణికిపోతావ్? ఎలాగూ దంపతులం కాబోతున్నాం. అభ్యంతరపెట్టకు. ప్లీజ్..." అంటూ మరీ దగ్గరగా తీసుకున్నాడు. ఇక అనూరాధ ఎంత పెనుగులాడినా లాభంలేకపోయింది. ఆ అబల ఆక్రందనం అరణ్యరోదనమే అయింది.

*　*　*

ఉత్తరంకోసం చూసి చూసి విసిగిపోయింది ఊర్మిళ. ఏమిటో తపన; ఆరాటం. కాయితమూ, కలమూ తీసుకుని సంపెంగచెట్టుదగ్గిరికి వెళ్లి కూర్చుంది.

చక్కని సాయంసమయం. మందమందంగా సరామర్శిస్తున్నది మలయానిలం. సంపెంగ చెట్టు ఆకులు గలగలలాడించి పలకరించింది. పారిజాతం, మందారం అన్నీ తలలు ఊపి కుశల మడిగాయి తమ నెచ్చెలిని. అయినాసరే ఏ చెట్టును ప్రేమగా స్పృశించలేదు ఊర్మిళ. ఆమె నిరాదరణ చూసి వాతావరణమంతా విషాదంగా మారిపోయింది.

ఉత్తరం పూర్తిచేసి చదివింది ఊర్మిళ. అప్పుడామె ముఖంలో తారట్లాడిన రకరకాల భావాలను విస్తృ



బోయి చూసింది చల్లగాలి.

"శ్రీ శశికాంత్!

నమస్కారాలు.

ఒక్క ఉత్తరమైనా రాయటంలేదేమండీ? కోపం వచ్చిందా రాజావారికి? లేకపోతే పరీక్షల హడావిడేమైనానా? నాకేమిటో భయంగా, ఆందోళనగా ఉంది. మనస్సు కీడు శంకిస్తూంది. మీ నాన్నగారితో మన సంగతి చెబితే ఒప్పుకోలేదా? అమ్మో! ఆ ఊహనే భరించలేనండీ! ప్రస్తుతం దూరంగా ఉన్నా త్వరలోనే చేరువౌతారన్న ఆశతోనే బ్రతకగలుగుతున్నాను. రిజల్ట్స్ రాంగానే తమరు ఇంజనీరుగారైపోతారు కాబోలు. అప్పుడీ ఊర్మిళ గుర్తుంటుందా? ఏమో, చెప్పలేనంటారా? మీ నెంబరైనా వ్రాయండి, స్వామీ! పోనస్సు వచ్చిందో లేదో నేను చూడద్దూ? ఒక్కమాట చెప్పనా? మీ సన్నిధిలో నా బ్రతుకు నందనవనం. మీరు లేకపోతే శ్మశానసదృశం. జవాబు వ్రాయరూ?

ఎప్పటికీ మీదాన్ని, ఊర్మిళను."

విశాలమైన నేత్రాలనించి ముత్యాల్లా రాలాయి కన్నీళ్ళు. ఉత్తరాన్ని మనసారా ముద్దుపెట్టుకుని ప్రేమగా గుండెకు హత్తుకుంది. కానీ అదేవేళలో అక్క మనసులో అగ్నిపర్వతాలు బ్రద్దలౌతున్నాయనేది తెలియదు, పాపం.

అక్కచెల్లెళ్ళిద్దరూ రోదిస్తున్నందుకు విస్తూ రుస్తూ పక్కకు తిప్పుకుంది సంధ్యాకాంత. త్వరత్వరగా ప్రవేశించిన విశాకాంత వాళ్ళను చూసి ముక్కుమీద వేలు వేసుకుంది. కాశీపతి వచ్చి హెచ్చరించేవరకూ ఆ యింట దీపమే వెలగలేదు.

* * *

ఆత్రంగా ఉత్తరం అందుకున్నాడు శశికాంత్. ముద్దులొలుకుతూన్న అడ్రస్ చూస్తుంటే గుండెలోని అట్టడుగు పొరకూడా కదిలిపోయింది. పైపంచెతో క్రిందిపెదవిని నొక్కిపట్టి తన గదిలోకి వెళ్ళిపోయాడు.

చేతులు తుడుచుకుంటూ ఇవతలికి వచ్చిన శాంతమ్మ "ఎక్కణ్ణించిరా, అబ్బాయ్, ఉత్తరం?" అని ప్రశ్నించనే ప్రశ్నించింది కొడుకు ముఖాన్ని నిశితంగా చూస్తూ. సమాధానం చెప్పలేదు శశికాంత్.

"అమ్మాయిదగ్గిరనించేనా?"

"ఔను."

"ఏదీ, దాన్నిట్లా ఇవ్వు."

"అమ్మా!"

"బాబూ! నన్ను సంస్కారహీనురాలనుకుంటున్నావు గదూ? అయినాసరే నువ్వు దాన్ని చదవడం మంచిది కాదు. ఆడపిల్లల గుండెల్లో లేనిపోని ఆశలు కల్పించడమూ తగదు. మొదటే మన తాహతు తెలుసుకుని ప్రవర్తిస్తే . . ."

నిర్ఘాంతపోయి ఒక్క క్షణం నిలబడిపోయాడు శశికాంత్. వెంటనే తేరుకుని తన గదిలోనికి వెళ్ళిపోయాడు. కునుకు పట్టనేలేదు. పరుపు మీద కుప్ప పోశాడు. అతని కళ్ళల్లో ఎరుపు జీరతోపాటు రెండు అశ్రుబిందువులు...

గుమ్మందగ్గిర మంచుని కన్నీరుమున్నీరుగా ఏడుస్తున్నది శాంతమ్మ. ఉత్తరం తాలూకు ముక్కల్ని దోసిట్లో పోసుకుని తల్లిముందు నిలబడ్డాడు.

"ఎందుకమ్మా ఏడుస్తున్నావు? ఆ ఉత్తరం చదివాననుకుంటున్నావా? నీ మాట దాటానా, అమ్మా, ఎప్పుడైనా" అన్నాడు బొంగురుపోయిన కంఠంతో.

పమిటచెంగు నోటికి అడ్డుపెట్టుకుంటూ, రెండో చేత్తో కొడుకును దగ్గిరికి తీసుకుంది శాంతమ్మ. నిరక్తిగా చూశాడు శశికాంత్ తల్లివేపు.

"నా తండ్రీ! శశీ! మనం లేదవాళ్ళం, నాయనా!

(తరువాయి 34 వ పేజీలో)

అసంకల్పితంగానే జివ్వుమన్నది ఊర్మిళ మనస్సు. ఎంత కాదనుకున్నా గుండెల్లోంచి ఉబికివస్తూంది బాధ.

అణచిపెట్టుకుంటూ "విజయకు అప్పుడే పెళ్లి చేస్తారా?" అన్నది.

"ఏం? పదిహేడేళ్లున్నాయి. ఆ సెవెంత్‌ఫారం పూర్తి అయిపోగానే కావలసినంత కట్నం ఇచ్చి మంచి సంబంధం తెచ్చి పెళ్లిచేసేద్దాం" అన్నాడు దర్పంగా సుబ్బారాయుడు.

'ధనవంతులిట్లా కట్నాలివ్వబట్టే ఏ యువకుడూ బీదపిల్లను చేసుకోనంటున్నాడు. ప్రభుత్వం కుటుంబ నియంత్రణమో అని నెత్తిన నోరుపెట్టుకుని చెబుతున్నా ఏం లాభం? ఇంత చిన్నప్పుడే పెళ్లిళ్లు చేస్తుంటే? ...' అనుకుంది. కానీ పైకి అనలేకపోయింది.

కళకళలాడుతూన్న ఊర్మిళ ముఖంలోకి చూపు నిగిడ్చి "చిలకలు చుట్టడం వచ్చునా?" అని అడిగాడాయన.

మాట్లాడకుండా తమలపాకుల ఈనెలు తీస్తూ నుంచుంది. నవ్వుగా నవ్వుతూ "నుంచుని తియ్యక్కర్లేదు. ఇలా కూచోవమ్మ" అని పక్కకు జరిగాడు.

* * *

ఆ తరవాత మీనాక్షి నిలయంలో చాలా మార్పులు జరిగాయి. ముందుగా వంటమనిషిని మానిపించేసింది ఊర్మిళ. పిల్లలకు రోజూ చదువు చెప్పటం ప్రారంభించింది. అప్పటివరకూ వెలవెలబోతున్న మీనాక్షి నిలయాన్ని కళకళలాడేట్లు చేసింది. ఈ హడావిడిలో ఆమె ప్రశాంతగంభీరమూర్తిగా మారిపోయింది. తీరిక దొరికినప్పుడల్లా భగవద్గీత చదువుకుంటుంది. చరఖా వడుకుతుంది. ఈ భార్యను చూస్తున్నకొద్దీ సుబ్బారాయుడికైతే మతి పోతున్నది. ఆయన ఎంత చెప్పినా క్షణం విశ్రాంతి తీసుకోదాయె. కానీ రోజురోజుకీ నీరసించిపోతున్న భార్యను చూస్తూ బాధపడటమేతప్ప ఆమెను పట్టించుకునే తీరిక లేదు సుబ్బారాయుడికి, ప్రసిద్ధిపొందిన లాయర్ కావడంచేత. అతి సకృత్తుగా "ఓ యోగినిగారూ! కాసిని మంచినీళ్లిస్తారూ?" అని పిలిచేవాడు రాత్రిపూట. పక్కగదిలో కూర్చుని ఏ రామాయణమో చదువుకుంటున్న ఊర్మిళ నెమ్మదిగా లేచి వెళుతుంది.

అలా వెళుతూనే స్పృహతప్పి పడిపోయింది ఒకరోజున. కంగారుపడి డాక్టరుకు ఫోనుచేశాడు సుబ్బారాయుడు.

"మరేంలేదు. బాగా నీరసంగా ఉన్నా రావిడ. దేనికో చాలా బాధపడుతున్నారల్లే ఉంది. మిస్టర్ సుబ్బారాయుడూ! ఆవిడ మనసెరిగి ప్రవర్తించండి" అంటూ మందులు వ్రాసిచ్చాడు డాక్టర్.

విచారిస్తే అప్పుడు తెలిసింది సుబ్బారాయుడికి భార్య ఒక్కపూటే భోజనం చేస్తున్నదని. ప్చ్! . . .

* * *

మీనాక్షి నిలయం సందడిగా ఉంది. "అమ్మాయిని తీసుకురా, ఊర్మిళా!" అని సుబ్బారాయుడు కేకేస్తుంటే ఉలిక్కిపడ్డాడు శశికాంత్. తనలో తనే నవ్వుకున్నాడు అదంతా భ్రమేననుకుని. ఇంతవరకూ తలిదండ్రుల బలవంతంమీద పెళ్లిచూపులకు వస్తున్నాడేగాని ఏ పిల్లనైనా చూడలేదు. అమ్మాయి అక్కడున్నంతసేపూ గోడమీదున్న ఆయిల్‌పెయింటునో, టీపాయ్ చెక్కడాన్నో పరీక్షగా చూడటం అలవాటు చేసుకున్నాడు. ప్రస్తుతం సుబ్బారాయుడుగారింట్లో ఎదురుగా గోడకు తగిలించిఉన్న సీతారాముల పటం కనిపించింది దృష్టి నిలవటానికి అనువుగా.

"ఆ చిత్రం అమ్మాయి వేసిందేనండి" అని సగర్వంగా చెప్పాడు సుబ్బారాయుడు. సిగ్గుపడుతున్న విజయను చూసి ముచ్చటపడుతూ చిరునవ్వుతో నడిపించుకుని వచ్చింది ఊర్మిళ. తడబడుతున్న కాళ్లతో వెంటనే లోపలికి వెళ్లిపోయింది. వణికిపోతూ "భగవాన్! నాకు తట్టుకునే శక్తినివ్వు, తండ్రీ!" అనుకుంటూ కళ్లు గట్టిగా మూసుకుంది. అంతే స్పృహ తప్పిపోయింది.

* * *

మరునాడు ఉదయం —

"భగవాన్! ఊర్మిళ నిన్నెంతో పూజిస్తుందే. మమ్మల్ని రక్షించ వెందుకని? మళ్లీ ఇంకో స్త్రీ జీవితంలోకూడా నిప్పులు పొయ్యనా, స్వామీ? పవిత్ర ప్రసిద్ధికెక్కిన దేవుడివి — నన్ను కాపాడు" అని చేతులు జోడించి ప్రార్థించాడు శశికాంత్. కల్యాణ మండపందగ్గరికి రాగానే ఎదురైన స్త్రీమూర్తిని చూసి అప్రతిభుడైపోయాడు. ఊర్మిళమాత్రం నిరీహగా నిలబడిపోయింది. కళ్లారా ఒక్కసారి ఆమెను ఆపాదమస్తకమూ పరికించలేకపోయాడు శశికాంత్. మొదట్లోనే కాలివేళ్లకున్న మట్టెలు అతని చూపుల్ని అడ్డుకున్నాయి. అతని ప్రాణం సగం చచ్చిపోయింది.

> రేఖాచిత్రం నిశ్శబ్ద కవనం; కవిత్వం పలుకనేర్చిన రేఖా చిత్రం.
>
> —సిమోనైడ్స్

అకుపచ్చని నేతచీరతో, మెడలో కేవలం మంగళసూత్రాలూ, నల్లపూసలతో, స్నానంచేసి వదులుగా వేసుకున్న ముడితో, నిండుగా నుదుట కుంకుమతో మూర్తీభవించిన విషాదంలా ఉన్నది ఊర్మిళ. చిరకాలంగా ఆమె వియోగంతో క్షోభించిపోతున్న శశికాంత్ హృదయం ఒక్కసారి ఆమెను గాఢంగా హత్తుకోమంది. అయినా అతి ప్రయత్నంమీద నిగ్రహించుకుంటుంటే కళ్లల్లో నీళ్లు గిర్రున తిరిగాయి.

"ఈమె — ఈమేనా తన ప్రణయసామ్రాజ్య పట్టమహిషి? ఈ పుణ్యవతినేనా తనింత క్షోభ పెట్టింది?" అవర్ణనీయమైన వేదనతో మనస్సు ఉండచుట్టుకుపోతూంది.

రాత్రంతా జాగారంచేసి తనకు నిర్లిప్తతను ప్రసాదించమని స్వామిని వేడుకున్నది ఊర్మిళ. ముందు ఆమే పలకరించింది.

"దేవాలయానికి వచ్చారేమిటి మీరు? దేవుడంటే ఎప్పటినించి నమ్మకం కుదిరిందిట?" అన్నది నవ్వటానికి ప్రయత్నిస్తూ.

సమాధానం చెప్పకుండా ఆమెనే చూస్తూ, "పోన్లే, ఊర్మిళా! మనస్సైనా సుఖంగా ఉన్నావు. నీ సంసారం కళ్లారా చూడాలనిపిస్తూంది. మీ ఇంటికి రమ్మంటావా?" అన్నాడు కోపాన్ని, చేతగానితనాన్ని దాచుకుంటూ.

"నేను పిలవకముందే నిన్న మా ఇంటికి వచ్చారుగా" అన్నది నవ్వి. దెబ్బతిన్నట్లు నిలబడిపోయాడు. "నిన్న — నిన్నా? అరే — ఆ లాయర్ సుబ్బారాయుడుగారు... సుబ్బా...రాయుడుగారు..." గింగిరాలాడిపోతూ ఆగాడు. అతని ముఖంనిండా చెమటలు పట్టింది.

"ఔనండీ. ఆయనే మీ విజయావాళ్ల నాన్నగారు." అన్నది తల పక్కకు తిప్పుకుని.

"అయ్యో!" అంటూ నుదురు కొట్టుకున్నాడు శశికాంత్. అంతలో ఏదో స్ఫురించగా "మా విజయా? ఎవరావిడ?" అన్నాడు గద్దరిస్తున్నట్లు.

"బావుంది. కాబోయే భార్యపేరే తెలీదూ?"

"ఊర్మిళా! నన్ను చిత్రవధ చేస్తున్నావ్, ఊర్మిళా!"

"నేనా? మిమ్మల్నా? ఎంతమాటన్నారు? కళ్లల్లో వెలిగించుకున్న వెన్నెలవత్తిని ఆర్పేసుకుంటానా? గుండె లోతుల లోపల నిలుపుకున్న మనోహరమూర్తిని చెరిపేసుకుంటానా? నా కంత సామర్థ్యం లేదు. మీరైతే నన్ను మరిచిపోగలిగారుకానీ . . ." తెచ్చిపెట్టుకున్న గాంభీర్యమూ, ఔదాసీన్యమూ సడలిపోగా రుద్ధమైన కంఠంతో అన్నది ఊర్మిళ.

"ఊర్మిళా! నిన్ను మరిచిపోగలిగానా? నువ్వుకూడా నన్ను అర్థం చేసుకోలేవా?" అన్నాడు ఆర్ద్రకంఠంతో, పరవళ్లుతొక్కే ప్రేమతో, మమత్వపూర్ణమైన మనస్సుతో.

ఊర్మిళ కదిలిపోయింది. వికారాలకు దూరంకావాలని ఆమె ఇన్నాళ్లుగా చేసిన తపస్సంతా నిష్ఫలమైనట్లు తోచింది. ఆనకట్టలను ఛేదించుకుని మహానది విజృంభించినట్లు దుఃఖ ప్రవాహం.

"మరి . . . అన్ని ఉత్తరాలు వ్రాశానే! కనీసం ఒక్కసారి — ఒక్కసారైనా జవాబు వ్రాయలేదేం? నన్ను ఏమనుకోమన్నారు చెప్పండి."

"ఉఫ్ . . ."

"నన్ను ఏమనుకోమన్నారు చెప్పండి."

"ఉఫ్ . . ."

"ఎంత కుమిలిపోయాను మీకోసం? పోనీ, ఏదైనా అడ్డువస్తే విషయం ఇదని వ్రాయకూడదూ? అర్థం చేసుకుని సహకరించలేననుకున్నారా? అటు అక్క పోయిన బాధ గుండెల్ని కార్చిచ్చులా కాల్చివేస్తుంటే, ఇటు ప్రేమనిధానమని నమ్మిన మీరు ఘోరంగా తృణీకరించిన వేదన ఆపాదమస్తకమూ దహించివేస్తుంటే ఆ మహాగ్నిమధ్యంలో పడి మసిగాకుండా బతికింది దైవోపహతుడైన మా నాన్నకోసమే. అంతే శశికాంత్! ఆయన ఆక్రోశం మీకిప్పుడే అర్థంకాదు. మీరుకూడా ఆడపిల్లల తండ్రులైనప్పుడు అర్థమౌతుంది!" ఏమిటేమిటో మాట్లాడుతున్న ఊర్మిళ శశికాంత్ కన్నీరు చూసి ఆగిపోయింది. అప్పటికే ఆమె చెక్కిళ్లూ పైట చెంగూ కన్నీటితో తడిసిపోయాయి.

"ఆనాడు మా అమ్మ కిచ్చిన మాట ఇన్ని అనర్థాలకు దారితీస్తుందనుకోలేదు, ఊర్మిళా! కొంతకాలానికి నన్ను మరిచిపోయి నువ్వు హాయిగా పెళ్లి చేసుకుంటావనుకున్నాను. పొరపాటుపడ్డాను. ఇంతకీ మీ అక్కయ్యకేమైంది?" అన్నాడు శశికాంత్ ఆవేదనగా.

"అయ్యో! అయితే మీకు నా ఉత్తరాలేం అందలేదా? ఆ గిరిధర్ అక్కను మోసంచేశాడని, దాంతో

(తరువాయి 39 వ పేజీలో)

బాగున్నా ఎదుటివాళ్ళ కోసరమయినా ఆ అలవాటు మానుకుంటే బాగుంటుంది.

పిల్లలు మనమేది చేస్తే వాళ్ళూ అదే చెయ్యాలనుకొంటారు. అది సహజం. అంటే మన మక్కడ వాళ్ళకు గురువుగా పని చేస్తున్నామన్నమాట. తిడితే తిట్టాలనుకొంటారు. భయపెట్టాలనికొడితేకొన్నాళ్ళకు వాళ్ళ మానసికప్రవృత్తి ఉండవలసిన స్థితిలో ఉండదు. మరీ బలహీనంగా తయారయినా తయారవవచ్చు. లేదా మరీ మొండిగా ఎందుకూ పనికి రాకుండానన్నా తయారవవచ్చు! పిల్లలను అధికంగా కొట్టడం, తిట్టడం ఎప్పుడూ చేయకూడదు. వాళ్ళకోసరమని అవసరమయితే తమ అలవాట్లుకూడా మార్చుకోవాలి తప్పదు.

కొందరు తమ పిల్లలను విపరీతమైన గారాబం చేస్తారు. గారాబం వాళ్ళు చెడిపోయేందుకు దోహదకారి కాకూడదు. గారాబం వలన పిల్లలను మరీ పెంకిగా తయారుచేయకూడదు. ఎంత గారాబం చేసినప్పటికీ 'ఆగు' అనగానే ఆగేటట్లు ఉండాలి. పిల్లల్లో కొందరు ఎవరింటికైనా వెడితే వాళ్ళు సవరించని వస్తు ఉండదు. తల్లిచూస్తూకూడా ఊరుకుంటుంది. తమ పిల్లలు తమకు గారాబం కావచ్చు. కాని,అందరకు కారు. పిల్లలు అల్లరి చేయకుండా అదుపుఆజ్ఞలలో వుంటే చూసే నలుగురికీ ముద్దువస్తారు. లేకపోతే చిరాకు కలిగిస్తారు.

పిల్లలను కొందరు వ్యక్తిగతంగా ద్వేషిస్తారు. అది అసలు పనికిరాదు. వాళ్ళు ఎంత దుడుకువారైనప్పటికీ, ఆ చిన్నవయసులో ఒక విధమైన సున్నితమైన మనస్తత్వం ఉంటుంది. అది గాయపడిందంటే చాలా నష్టం. వాళ్ళావయసులో గాయపడితే, ఆ ఆ గాయాన్ని మాన్పటానికి చాలా ప్రయాసపడాల్సి వస్తుంది. అయినా ప్రయోజనం కనిపించక పోవచ్చు.

ఏమైనా పిల్లలను పెంచటం కూడా ఒక కళ. ఆ విషయంలో గృహిణులు చాలా శ్రద్ధ వహించాల్సి యుంటుంది. తప్పదు మరి. కన్నతల్లికయినా, దేశానికయినా రేపు వాళ్ళే రక్ష. వాళ్ళకా క్రమశిక్షణ పసితనంనుంచీ తలిదండ్రులు శ్రద్ధ వహించి నేర్పాల్సి ఉంటుంది. ★

## వంటా వార్పూ

### క్యారెట్ పచ్చడి

క్యారెట్టుదుంపలతో పచ్చడి చేయడము చాలా సులభము. నాలుగైదు దుంపలను శుభ్రముగా కడిగి సన్నగా తురుముడుపీటతో తురుముకొనవలెను. రెండు నిమ్మకాయలను తీసుకొని రసము తీసి, ఆ రసమును దీనిలో వేయవలెను. పచ్చిమిరపకాయలు చిన్న చిన్న ముక్కలుగా తరిగి దీనిలో కలుపవలెను. దీనిలో తగినంత ఉప్పు, కొద్దిగా పసుపు వేసి, పోపు వేయించి కలుపవలెను. పోపు అనగా మూకుడులో కొద్దిగా నూనెవేసి దానిలో యింగువ, ఎండుమిరపకాయముక్కలు, మినప్పప్పు, ఆవాలు, కరివేపాకు వేసి వేయించవలెను. ఈ పోపు, ఉప్పు, నిమ్మకాయ రసము బాగా కలియునట్లు చేతితో కలపాలి. దీనిని 5 నిమిషాలలో తయారుచేయవచ్చు. ఇది చాలా రుచిగా ఉంటుంది. క్యారెట్‌దుంపల పచ్చడి రొట్టెలలోనికి, దోసెలలోనికికూడ బాగుంటుంది.

— ఎస్. సి. రాధ, హైదరాబాదు-16

### ద్రాక్ష

కావలసిన సామానులు:—

పెసరపప్పు అర కేజీ
పంచదార అర కేజీ
ఏలకులు
కొంచెం తినేరంగు

మొదట మనము పెసరపప్పు నానవేసి మెత్తగా రుబ్బుకొని దానిలో రంగు కలిపి ఉంచుకొనవలయును. పంచదారను లేతపాకముగా తయారుచేయవలయును. కళాయిలో నూనె పోసి మరిగిన తరవాత ఈ పెసరపప్పురుబ్బును ద్రాక్షాచట్రములో బూందీమాదిరిగా తయారు చేయవలయును. కొంచెము వేడిగా ఉన్నప్పుడు బూందీని పాకములో వేయవలయును. ఏలకులు మెత్తగా నూరి కలపవలెను. అయిదు, ఆరు గంటలు అయిన పిదప బూందీ పంచదార పాకమునుపీల్చుకొని తినుటకు చాలా బాగుగా ఉంటుంది. ఇది నాలుగు రోజులు నిలవ ఉంటుంది.

— మంగు కమలకుమారి, దారువా

# మమ దేహి కరావలంబమ్

( 35 వ పేజీ తరువాయి)

అక్క ఆత్మహత్యచేసుకుందనీ వ్రాశానుగా?" అంటూంటే ఆ నిర్భాగ్యురాలి కంఠం పూడుకుపోయింది. కళ్ళవెంట నీళ్ళు మళ్ళీ బొటబొట ఉబికివచ్చాయి. ఇన్నాళ్ళుగా తనలో తనే దిగమింగిన దుఃఖమంతా ప్రాణానికి పరమాప్తుడనుకున్న వ్యక్తి కనిపించడంతో పెల్లుబికి వస్తోంది. కష్టపడి గొంతు పెగల్చుకుని "ఆ దిగులుతోనే మంచంపట్టారు నాన్న. నా పెళ్ళి కాగానే ఆయనా పోయారు" అంటూ బావురుమంది.

"ఉ్బ — ప్" అంటూ కళ్ళు మూసుకున్నాడు శశికాంత్.

"అక్కపోయినప్పుడే నాన్న నా చదువు మానిపించారు. ఇటు మీరు మరిచిపోయారు. ఆ పరిస్థితుల్లో నాన్న కోసం శరీరం నిలుపుకున్నానుగానీ హృదయం ఏనాడో ఆహుతైపోయింది. అప్పుడే విజయావాళ్ల నాన్నగార్ని . . . ఆ విషయం మీకు వ్రాశాను గదండీ . . ." అన్నది ఊర్మిళ.

"నీ ఉత్తరాలన్నీ అమ్మ కిచ్చిన మాటప్రకారం చింపేశానుగానీ చదవలేదు. కట్నం పుచ్చుకోవటం నాకోసంకాదు, ఊర్మిళా! నీమీద ఒట్టు. మా అక్కయ్య పెళ్ళికి, కేవలం నా శరీరానికి, డిగ్రీకి అంతే. నన్ను ఎంత శపించుకున్నావో గదూ అప్పుడు. ఈ అరిష్టాలన్నిటికీ డబ్బే కారణం, ఊర్మిళా! నిన్నింత కష్టపెట్టింది దానికోసమే. అనర్హుడనైన నన్ను ప్రాణప్రదంగా ప్రేమించావు. నీ ఆరాధనను బూడిదపాలు చేసిన కిరాతకుణ్ణి నేను. క్షమించమనికూడా అడగలేను. అరే! ఏడుస్తావెందుకు? నాకోసమేనా? ఛ! ఛ. నాకేం ఫర్వాలేదు. మా కుటుంబంకోసం నూరేళ్ళూ బ్రతుకుతున్నాను. ఎంత కష్టమైనా సరే కర్తవ్యాన్ని ఉల్లంఘించబోను. భగవాన్! పై జన్మకైనా మమ్మల్ని కలుపు, స్వామీ! నా ఊర్మిళను ధనవంతుల ఇంట్లోనే పుట్టించు" అంటూ కన్నీటినైనా తుడుచుకోకుండా వెళ్ళిపోయాడు శశికాంత్.

అతన్ని చూడటంకోసమే అన్నాళ్ళుగా నిల్చిఉన్న ఆమె ప్రాణాలు సంచలించి, సంక్షోభించిపోయాయి. గర్భగుడిలో వేంచేసి ఈ వింతనంతా తిలకిస్తున్న శ్రీ మహావిష్ణువుకు చేతులెత్తి మొక్కింది ఊర్మిళ. ఆమె ఆక్రోశం ఫలించి స్వామి కడసారిగా దయదలిచాడు. తండ్రి, అక్క, భర్త, శశికాంత్ — ఎవ్వరి స్మృతీ లేకుండా శూన్యంగా ఉన్న ఆమె మనఃపీఠం మీద శత సహస్ర దీధితులతో అధివసించాడు. చిరునవ్వుతో, అభయముద్రపట్టి నిల్చిన ఆ ప్రభువుది మేఘశ్యామలమైన తనూకాంతి. సువిశాలమైన ఆయన వక్షస్థలం లక్ష్మీదేవికి పీఠం. ఆయన శ్రీమన్నారాయణమూర్తి. ఇన్నాళ్లనించీ ఆమెలో నిక్షిప్తమై ఉన్న భక్తిభావం వందరెట్లు, వెయ్యిరెట్లు ఉరకలెత్తిపోయింది. మైకం కమ్ముకువస్తోంది. ఆ అర్ధజాగ్రదవస్థలోనే దోసిలొగ్గి 'నన్ను నీ పాదాలదగ్గరికి చేర్చుకోవా, ప్రభూ! ఇప్పటికైనా దయరాదా?' అనుకుంది. ఎదురుగా పూజారి కాబోలు నిష్పష్ట గంభీరస్వరంతో మూలవిరాట్టును స్తుతిస్తున్నాడు.

"సంసార భీకర కరీంద్ర కరాభిఘాత
నిష్పిష్ట మర్మవపుష స్సకలార్తినాశ!
ప్రాణప్రయాణ భవభీతి సమాకులస్య
లక్ష్మీనృసింహ మమ దేహి కరావలంబమ్..."

ఆ చిట్టచివరి మాట చెవులలో ప్రతిధ్వనిస్తుండగా పడిపోయింది ఊర్మిళ. "మమ దేహి కరావలంబమ్ — మమ దేహి కరావలంబమ్" అని ఆమె అంతరంగం పదే పదే ఘోషిస్తూనే ఉంది.

* * *

"డాక్టర్! నా ఊర్మిళను నాకు దక్కించండి, డాక్టర్! కావలిస్తే నా సర్వస్వాన్నీ తీసుకోండి, డాక్టర్. ఊర్మిళను మాత్రం బ్రతికించండి, డాక్టర్" అని గద్గదకంఠంతో వేడుకున్నాడు సుబ్బారాయుడు.

కళ్లజోడు తీసి ఓసారి తుడిచి, కళ్ళుకూడా జేబురుమాలుతో ఒత్తుకుని "సారీ, మిస్టర్ సుబ్బారాయుడూ!" అంటూ లేచి ఇవతలికి వచ్చేశాడు డాక్టర్. ★